# ٢٥- كِتَابُ الْآدَابِ

# 25. సంస్కారాల పుస్తకం

## ١ - بَابُ السَّلَام

## 1. సలాం అధ్యాయం

ప్రతి జాతిలో నమ్మకాలు, పద్ధతులు, ఆచరణలు, నివసించే కలిసే, అన్నపానీయాలు, పడుకునే, లేచే, స్నానాదులు, సంభా షణలు, సంతోష దుఃఖవిచారాల కొన్ని ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. వాటివల్ల వాటిని గుర్తించడం జరుగుతుంది. వీటన్నిటినీ కలిపి సమాజంగా పరిగణించడం జరుగుతుంది. వీటిని సంస్కృతి, నాగరికతలుగా భావించడం జరుగుతుంది.

1. వివిధ జాతులలో వివిధ రకాల సామాజిక నియమ నిబంధనలు ఉన్నాయి. కొన్ని అక్కడి వాతావరణంపై ఆధార పడి ఉన్నాయి. వాతావరణం వేడిగా ఉన్న ప్రాంతంలోని ప్రజలు లూజుగా ఉన్న దుస్తులు ధరిస్తారు ,మరియు పగిడి ధరిస్తారు.

చల్లని వాతావరణంలోని ప్రజలు దుడ్డుగా ఉన్న దుస్తులు ధరిస్తారు. వాతావరణం సామాన్యంగా ఉన్న ప్రాంతం ప్రజలు తమకు తగిన విధంగా దుస్తులు ధరిస్తారు.

2. కొన్ని జాతుల్లో ఆవు మలమూత్రాలను పరిశుభ్రతా సాధనాలుగా పరిగణించటం జరుగుతుంది, భోజనం చేసే టప్పుడు నగ్నంగా ఉండి చెట్ల ఆకులపై తినటాన్ని శుభంగా భావిస్తారు, మలమూత్రాల విసర్జనా సమయాల్లో చెవికి దారం కట్టుకోవటం ఆరాధనగా, దైవసాన్నిహిత్యంగా భావించడం జరుగుతుంది. ఇటువంటి నమ్మకాలు, భావాలనే సామాజిక ప్రామాణికతగా పరిగణించటం జరుగుతుంది.

కాని ఇస్లామీయ నియమ నిబంధనలు నమ్మకాలపై, ఆచారాలపై ఆధారపడి లేవు. ఇవి కేవలం అల్లాహ్ (త) ఆదేశాలు, నిబంధనలపై ఆధారపడి ఉన్నాయి అల్లాహ్ (త) నుండి వీటిని ప్రవక్తలు, ప్రజలకు అందజేసారు. అంటే ఆదర్శ జీవితం ప్రసాదించబడింది. అంటే ఇస్లామీయ నియమ నిబంధనలన్నీ అల్లాహ్(త) మరియు ఆయన ప్రవక్త తరఫు నుండి నిర్దేశించబడి ఉన్నాయి. ఇస్లామ్‌లోని అనేక ప్రత్యేక నియమ నిబంధనలు ఇతర జాతుల్లో ఏమాత్రం కానరావు.

1. జీవితంలోని ప్రతి పనికి ప్రత్యేక నియమ నిబంధనలు ఉన్నాయి. చివరకు నిద్రపోవటం, మేల్కొనటం, మలమూత్ర విసర్జనలకు కూడా నియమ నిబంధనలు ఉన్నాయి. ఒక యూదుడు మీ ప్రవక్త అన్ని విషయాలు బోధిస్తారు. చివరకు మలమూత్రవిసర్జన నియమాలు కూడా బోధిస్తారు అని అన్నాడు. దానికి అవును, మా ప్రవక్త ప్రతి విషయం గురించి బోధిస్తారు అని చెప్పటం జరిగింది.

2. ఆరాధనలు, లావాదేవీల్లో, సంభాషణల్లో, ఖర్చులో, వ్యాపారంలో మధ్మేమార్గం ఉంది.

3. ఇందులోని ప్రతి నియమం ప్రకృతిపై ఆధారపడి ఉంది. ఇస్లామీయ నియమ నిబంధనలు మానవునికి సహజత్వాన్ని ప్రసాదిస్తాయి.

4. ఇస్లామీయ విధానంలో గొప్పలు, చూపుగోలు, ఆర్భా టాలు ఉండవు. ఇందులో నిరాడంబరత ఉట్టిపడుతుంది.

5. ఇస్లామీయ విధానాల వల్ల మానవుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం, సోదరభావం మొదలైన వాటికి చాలా ప్రాముఖ్యత ఉంది.

6. పేద, గొప్ప; పాలకులు, పాలితులు; సేవకుడు యజ మానుల గురించి అనేక నియమనిబంధనలు ఉన్నాయి. వీటి వల్ల ఎవరి హక్కూ కొల్లగొట్టటం జరుగదు.

7. ఇస్లామీయ విధానం ద్వారా అజ్ఞాన కాలపు మూఢా చారాలు, మూఢనమ్మకాలు అన్ని రూపుమాపబడ్డాయి.

8. ఇస్లామీయ విధానంవల్ల పరస్పర సంబంధాలు, ప్రేమానురాగాలు విలసిల్లుతాయి. జనిస్తాయి. శతృత్వం, ఈర్ష్యా ద్వేషాలు తొలగిపోతాయి.

9. మానవునికి ఇస్లామీయ విధానాల ద్వారా ఒక మంచి శిక్షణ లభిస్తుంది. దీనివల్ల ఒక ఉత్తమ వ్యక్తిగా పరిగణించ బడతాడు.

10. ఇస్లామీయ విధానాల వల్ల ఉత్తమ గుణాలు, ప్రత్యేకతలు లభించి ఒక పరిపూర్ణ మానవునిగా వర్ధిల్లడం జరుగుతుంది. వీటివల్ల ఆత్మ పరిశీలన, ఆత్మశుద్ధి జరుగు తుంది. శరీరానికి, ఆత్మకూ అన్నిరకాల చెడులనుండి దూరంగా ఉంచడం జరుగుతుంది. చివరికి వీటివల్లే సాఫల్యం సిద్ధిస్తుంది.

ప్రవక్త (స) ప్రవచనం, "నేను సద్గుణాల పరిపూర్ణతకే పంపబడ్డాను." (అ'హ్మద్, బైహఖీ) అయినప్పటికీ ప్రవక్త (స) ఇలా దు'ఆ చేసేవారు, "ఓ అల్లాహ్(త)! నువ్వు నాకు ఉత్తమ గుణాలు ప్రసాదించు, నీవు తప్ప ఇతరులెవ్వరూ ఉత్తమ గుణాలు ప్రసాదించేవారు లేరు, ఇంకా, చెడునడత నుండి నన్ను వారించు, నీవు తప్ప ఇతరులెవ్వరూ చెడుగుణాల నుండి వారించలేరు." (ముస్లిమ్)

ఉత్తమ గుణాలు గలవ్యక్తిని అందరూ ప్రేమిస్తారు. ప్రవక్త (స) ప్రవచనం, "ఉత్తమ గుణాలు గలవాడు అందరికంటే మంచివాడు." (బు'ఖారీ) ఇస్లామ్‌లో నమా'జు, రో'జాలకు చాలా ప్రాధాన్యత ఉంది. అయితే ఉత్తమ గుణాలకు కూడా వాటిస్థానం ఉంది. ప్రవక్త (స) ప్రవచనం, "మానవుడు సద్గుణాల ద్వారా నమా'జీల, ఉపవాసకుల స్థానాన్ని పొంద గలడు." (అబూ దావూద్)

ఈ ఉత్తమ సద్గుణాలే తీర్పుదినం నాడు దైవతూనికలో ఆరాధనలన్నింటి కంటే బరువుగా ఉంటాయి. ప్రవక్త (స) ప్రవచనం, "తీర్పుదినం నాడు తూనికలో సద్గుణాలు తప్ప మరే వస్తువూ బరువుగా ఉండదు." (అబూ దావూద్, ఇబ్నె హిబ్బాన్).

సద్గుణాలు దైవప్రీతిని పొందే ఒక మార్గం. సద్గుణ సంపన్నుడు అల్లాహ్ వద్ద అందరికన్నా ప్రియమైనవాడు. ప్రవక్త (స) ప్రవచనం, "దైవదాసుల్లో అల్లాహ్ వద్ద సద్గుణ సంపన్నుడే అందరికంటే ప్రియమైనవాడు."

ఈ సద్గుణాలే స్వర్గ ప్రవేశానికి కూడా కారణం అవుతాయి. ప్రవక్త (స) కాలంలో ఇద్దరు పుణ్యస్త్రీలు ఉండేవారు. వారిలో ఒకామె నమాజులు అధికంగా ఆచరించేది. ఉపవా సాలు కూడా అధికంగా ఆచరించేది. అయితే ఆమెలో మాట దురుసుతనం ఉండేది. తన నోటితో ఇరుగు పొరుగు వారిని హింసించేది. మరొకామె కేవలం విధి ఆరాధనలనే పాటించేది. పేదల్లో దుస్తులు పంచిపెట్టేది. అయితే ఎవరికీ హాని చేకూర్చేది కాదు. ఇంకా నోటి దురుసుతనం ప్రదర్శించేది కాదు. ప్రవక్త (స)ను వారిద్దరి గురించి ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స) మొదటి స్త్రీ గురించి, ఆమెలో ఏ మేలూ లేదని, ఆమె తన చెడు నడత, నోటి దురుసుతనం వల్ల శిక్షించబడుతుందని, రెండవ స్త్రీ గురించి ఆమె స్వర్గంలోనికి ప్రవేశిస్తుందని సమాధానం ఇచ్చారు. (అల్ అదబుల్ ముఫ్రద్, బు'ఖారీ)

ఈ హదీసువల్ల సద్గుణాల, ఉత్తమ గుణాల ప్రాముఖ్యత, ప్రాధాన్యత విశదమవుతుంది. ఒక అనుచరుడు వచ్చి 'ఓ ప్రవక్తా! స్వర్గంలోనికి ప్రవేశింపజేసే కార్యం ఏదైనా ఉంటే బోధించండి,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) బానిసలను విడుదల చేయి. రుణగ్రస్తుల రుణాన్ని చెల్లించు, దుర్మార్గుడైన బంధువును దుర్మార్గం నుండి వారించు. ఒక వేళ ఇది చేయలేకపోతే ఆకలిగొన్న వారికి అన్నం పెట్టు. ప్రేమతో నీళ్ళు త్రాపించు, ఏదైనా మంచి వచనం బోధించు, ప్రజలను చెడు నుండి వారించు, ఇది కూడా సాధ్యం కాకపోతే, చెడు పలకకుండా నీ నోటిని వారించు,' అని హితబోధచేసారు. ఖుర్ఆన్ మరియు ప్రవక్త (స) సాంప్రదాయంలో సత్యం పలకమని, ఇత రులకు హానిచేకూర్చరాదని, హానికరమైనవస్తువులను మార్గంనుండి తొలగించమని, శాంతిభద్రతలను వ్యాపింప జేయమని, తాను ఇష్టపడేవస్తువునే ఇతరులకొరకుకూడా ఇష్టపడమని, ఇతరుల పట్ల చెడుగా ప్రవర్తించవద్దని, అమానతులో ద్రోహం చేయరాదని, పరిశుభ్రతలను అనుసరించమని, సిగ్గు బిడియాన్ని కలిగి ఉండమని, కలిసే వారిని ముందు సలామ్ చేయమని, పెద్దలను గౌరవించమని, చిన్నలను ప్రేమించమని నొక్కిచెప్పటం జరిగింది.

ఏది ఏమైనా ఉత్తమనడవడికలో అనేక విషయాలు ఉన్నాయి. వాటన్నిటినీ పేర్కొనటం చాలాకష్టం. అందువల్ల చెడు విషయాలకు దూరంగా ఉంటూ మంచివిషయాలను అలవరచుకోవడమే ఉత్తమ నైతికత. వీటన్నిటి గురించి క్రింద 'హదీసు'ల్లో చదవండి.

=====

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٦٢٨ - [ ١ ] ( متفق عليه ) (١٣١٥/٣)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَلَقَ اللهُ آدم عَلَى صُوْرَتِهِ طُوْلُهِ ذِرَاعًا فَلَمَّا خَلَقَهُ قَالَ اذْهَبْ فَسَلِّمْ عَلَى أُوْلَئِكَ النَّفَرِ وَهُمْ نَفَرٌ مِّنَ الْمَلَائِكَةِ جُلُوْسٌ فَاسْتَمِعْ مَا يُحَيُّوْنَكَ فَإِنَّهَا تَحِيَّتُكَ وَتَحِيَّةُ ذُرِّيَّتِكَ فَذَهَبَ فَقَالَ: السَّلَامُ عَلَيْكُمْ. فَقَالُوْا: السَّلَامُ عَلَيْكَ وَرَحْمَةُ اللهِ". قَالَ: "فَزَادُوْهُ وَرَحْمَةُ اللهِ". قَالَ: "فَكُلُّ مَنْ يَّدْخُلُ الْجَنَّةَ عَلَى صُوْرَةِ آدَمَ وَطُوْلُهُ سِتُّوْنَ ذِرَاعًا فَلَمْ يَزَلِ الْخَلْقُ يَنْقُصُ بَعْدَهُ حَتَّى الْآنَ".

4628. (1) [3/1315-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) ఆదమ్ (అ)ను తన రూపంతో సృష్టించాడు. అతని పొడవు 60 మూరలు ఉండేది. సృష్టించిన తర్వాత, 'ఓ ఆదమ్! దైవదూతల బృందం కూర్చొని ఉంది. నువ్వు వెళ్ళి వారికి సలామ్ చెయ్యి, ఇంకా వారి సమాధానాన్ని కూడా విను, ఈ సలామ్ నీకూ, నీ సంతానానికి దు'ఆగా నిర్ణయించడం జరిగింది,' అని ఆదేశించాడు అల్లాహ్. ఆదమ్ (అ) వెళ్ళి, "అస్సలాము అలైకుమ్," - 'మీపై శాంతి కురియుగాక,' అని అన్నారు, దైవదూతలు అతని సలాముకు సమాధానంగా, 'మీపై కూడా అల్లాహ్ శాంతి మరియు కారుణ్యం కురియుగాక!' అని అన్నారు. అంటే దైవదూతలు సలాముకు సమాధానంలో, 'వ రహ్మతుల్లాహ్,' అధికం చేసారు. స్వర్గంలో ప్రవేశించే వ్యక్తి ఆదమ్ (అ)ను పోలి ఉంటాడు, ఇంకా 60 మూరలు పొడుగ్గా ఉంటాడు. ఆ తరువాత సంతానం పొడవు రానురాను తగ్గి ఇప్పుడు మీరు చూస్తున్నట్లు ఉంది.[1] (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٢٩ - [ ٢ ] ( متفق عليه ) (١٣١٥/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو: أَنَّ رَجُلًا سَأَلَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: أَيُّ الْإِسْلَامِ خَيْرٌ؟ قَالَ: " تُطْعِمُ الطَّعَامَ وَتُقْرأُ السَّلَامَ عَلَى مَنْ عَرَفْتَ وَمَنْ لَمْ تَعْرِفْ".

4629. (2) [3/1315-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ఒక వ్యక్తి ప్రవక్త (స) ను, 'ఇస్లామ్ ప్రత్యేకతలన్నింటిలో గొప్ప ప్రత్యేకత ఏమిటి?' అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్త (స), '(పేదలకు) అన్నం పెట్టటం, (ప్రతి ముస్లిమ్‌కు) సలామ్ చేయటం మొదలైనవి అన్నిటి కంటే గొప్ప ప్రత్యేకతలు,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٣٠ - [ ٣ ] و ( لم تتم دراسته ) (١٣١٥/٣)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لِلْمُؤْمِنِ عَلَى الْمُؤْمِنِ سِتُّ خِصَالٍ: يَعُوْدُهُ إِذَا مَرِضَ وَيَشْهَدُهُ إِذَا مَاتَ وَيُجِيْبُهُ إِذَا دَعَاهُ وَيُسَلِّمُ عَلَيْهِ إِذَا لَقِيَهُ وَيُشَمِّتُهُ إِذَا عَطَسَ وَيَنْصَحُ لَهُ إِذَا غَابَ أَوْ شَهِدَ.

"لَمْ أَجِدْهُ" فِي الصَّحِيْحَيْنِ." وَلَا فِيْ كِتَابِ الْحَمِيْدِيِّ وَلَكِنْ ذَكَرَهُ صَاحِبُ" الْجَامِعِ". بِرِوَايَةِ النَّسَائِيِّ.

4630. (3) [3/1315-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక ముస్లిమ్‌పై మరో ముస్లిమ్ యొక్క 6 హక్కులు ఉన్నాయి. 1. అతడు అనారోగ్యానికి గురైతే, పరామ

---

1) వివరణ-4628: అల్లాహ్ (త) ఆదమ్ అలైహిస్సలామ్ ను తన పోలికలో సృష్టించాడు. అందువల్లే సమస్త వస్తువులనూ అతని అధీనంలో ఉంచాడు. ఇంట్లో ప్రవేశించినపుడు తల్లీ దండ్రులకు, భార్యాబిడ్డలకు సలామ్ చేయటం వల్ల మేలు, శుభం కలుగుతుంది. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది. "మీరు ఇంట్లోకి ప్రవేశిస్తే ఇంటివారికి సలామ్ చేయండి." ఇది దైవం తరఫున ఆశీర్వాద వచనాలు. తఫ్సీర్ ఇబ్నె కసీర్‌లో ఈ వాక్యం వివరణలో ఇలా ఉంది, "జాబిర్ (ర) కథనం: మీరు ఇంటి లోనికి ప్రవేశించినపుడు దైవం నేర్పిన శుభకరమైన సలామ్ చేయండి. నేనైతే ప్రయత్నించి చూసాను. ఇది పూర్తిగా శుభాలతో కూడుకొని ఉంది.

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను 5 విషయాల గురించి బోధించారు. ఓ అనస్ నీవు పరిపూర్ణంగా వు'దూ చేయి. దాని వల్ల నీ ఆయుష్షు పెరుగుతుంది, కలసిన ముస్లిమ్‌కు సలామ్ చేయి. దానివల్ల నీ పుణ్యాలు పెరుగుతాయి, ఇంట్లో సలామ్ చేసి ప్రవేశించు. దానివల్ల ఇంటికి మేలు కలుగుతుంది. సూర్యోదయం తరువాత నమా'జు చదువు, ఇది పూర్వీకుల పద్ధతి, దానివల్ల వారు దైవభక్తులు అయ్యారు. ఓ అనస్! నీవు చిన్నలపై దయచూపు. పెద్దలను గౌరవించు, దానివల్ల నా సాన్నిహిత్యం లభిస్తుంది. ప్రవక్త (స) ప్రవచనం, "ఓ కుమారా! నీవు నీ ఇంటిలోనికి ప్రవేశించినపుడు సలాము చెయ్యి, దాని వల్ల నీకు, నీ ఇంటివారికి శుభం కలుగుతుంది." (తిర్మిజి', తఫ్సీర్ ఇబ్నె కసీ'ర్)

ర్శించాలి. 2. అతడు మరణిస్తే, అతని జనా'జహ్‌లో పాల్గొనాలి. 3. ఆతిథ్యం ఇస్తే స్వీకరించాలి. 4. కలిస్తే సలామ్ చేయాలి. 5. తుమ్మితే సమాధానం ఇవ్వాలి. 6. అతని పట్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా శ్రేయోభిలాషిగా ఉండాలి. (నసాయి')

٤٦٣١ - [ ٤ ] ( صحيح ) (١٣١٦/٣)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم:"لَا تَدْخُلُوْنَ الْجَنَّةَ حَتَّى تُؤْمِنُوْا وَلَا تُؤْمِنُوْا حَتَّى تَحَابُّوْا أَوْ لَا أَدُلُّكُمْ عَلَى شَيْءٍ إِذَا فَعَلْتُمُوْهُ تَحَابَبْتُمْ؟ أَفْشُوْا السَّلَامَ بَيْنَكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

4631. (4) [3/1316-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు విశ్వసించనంతవరకు స్వర్గంలో ప్రవేశించలేరు, మీరు పరస్పరం ప్రేమించనంతవరకు విశ్వాసికాలేరు, మీకు ఒక విషయం తెలుపుతాను, దాన్ని ఆచరిస్తే పరస్పరం మీలో ప్రేమ జనిస్తుంది. అదేమిటంటే సలామ్‌ను వ్యాపింపజేయండి. (ముస్లిమ్)

ఈ 'హదీసు' ద్వారా సలామ్ చేయడం పరస్పరం ప్రేమాను రాగాలకు కారణభూతం అవుతుంది. దీనివల్లే ఈర్ష్యా ద్వేషాలు, శత్రుత్వాలు దూరంకాగలవని తెలిసింది.

٤٦٣٢ - [ ٥ ] ( متفق عليه ) (١٣١٦/٣)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يُسَلِّمُ الرَّاكِبُ عَلَى الْمَاشِيْ وَالْمَاشِيْ عَلَى الْقَاعِدِ وَالْقَلِيْلُ عَلَى الْكَثِيْرِ".

4632. (5) [3/1316-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "వాహనంపై వెళుతున్నవారు నడుస్తున్నవారికి సలాం చేయాలి. నడుస్తున్నవారు కూర్చున్నవారికి సలామ్ చేయాలి. అల్పసంఖ్యలో ఉన్నవారు అధిక సంఖ్యలో ఉన్నవారికి సలామ్ చేయాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٣٣ - [ ٦] ( صحيح ) (١٣١٦/٣)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يُسَلِّمُ الصَّغِيْرُ عَلَى الْكَبِيْرِ وَالْمَارُّ عَلَى الْقَاعِدِ وَالْقَلِيْلُ عَلَى الْكَثِيْرِ".

4633. (6) [3/1316-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చిన్న వాళ్ళు పెద్దవారికి సలామ్ చేయాలి. వెళు తున్నవారు కూర్చున్నవారికి సలామ్ చేయాలి, కొద్ది మంది ఎక్కువ మందికి సలామ్ చేయాలి." (బు'ఖారీ)

٤٦٣٤ - [ ٧ ] ( متفق عليه ) (١٣١٦/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مَرَّ عَلَى غِلْمَانٍ فَسَلَّمَ عَلَيْهِمْ.

4634. (7) [3/1316-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) యువకుల ప్రక్క నుండి వెళుతూ వారికి సలామ్ చేసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٣٥ - [ ٨ ] ( صحيح ) (١٣١٦/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَاتَبْدَؤُوا الْيَهُوْدَ وَلَا النَّصَارَى بِالسَّلَامِ وَإِذَا لَقِيْتُمْ أَحَدَهُمْ فِيْ طَرِيْقٍ فَاضْطَرُّوْهُ إِلَى أَضْيَقِهِ".

4635. (8) [3/1316-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "యూదులను, క్రైస్తవులకు ముందు సలామ్ చేయకండి. ఒకవేళ వాళ్ళు సలామ్ చేస్తే అలైక అని అనండి. మార్గంలో వాళ్ళు ఒక ప్రక్కగా నడిచేలా నిర్బంధించండి." (ముస్లిమ్)

٤٦٣٦ - [ ٩ ] ( متفق عليه ) (١٣١٦/٣)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا سَلَّمَ عَلَيْكُمُ الْيَهُوْدُ فَإِنَّمَا يَقُوْلُ أَحَدُهُمْ: اَلسَّامُ عَلَيْكَ. فَقُلْ: وَعَلَيْكَ"

4636. (9) [3/1316-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "యూదులు మిమ్మల్ని కలసినపుడు, 'అస్సలాము అలైకుమ్'కు బదులు, "అస్సాము అలైక" అంటే, 'మీపై మరణం సంభవించుగాక!' అని అంటారు. మీరు "అలైక" అనండి, అంటే 'మీపై సంభవించుగాక!' (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٣٧ - [ ١٠ ] ( متفق عليه ) (١٣١٦/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا سَلَّمَ عَلَيْكُمْ أَهْلَ الْكِتَابِ فَقُوْلُوْا: وَعَلَيْكُمْ".

4637. (10) [3/1316-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "గ్రంథ ప్రజలు మీకు సలామ్ చేస్తే, దానికి సమాధానంగా, 'వ అలైకుమ్' అని అనండి." (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٣٨ - [ ١١ ] ( متفق عليه ) (١٣١٦/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: اِسْتَأْذَنَ رَهْطٌ مِّنَ الْيَهُوْدِ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالُوْا "السَّامُ عَلَيْكُمْ". فَقُلْتُ: "بَلْ عَلَيْكُمُ السَّامُ

٤٦٣٩ - [ ١٢ ] ( متفق عليه ) (١٣١٧/٣)

وَعَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مَرَّ بِمَجْلِسٍ فِيْهِ أَخْلَاطٌ مِّنَ الْمُسْلِمِيْنَ وَالْمُشْرِكِيْنَ عَبَدَةِ الْأَوْثَانِ وَالْيَهُوْدِ فَسَلَّمَ عَلَيْهِمْ.

4639. (12) [3/1317-ఏకీభవితం]

ఉసామా బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) కొందరు కూర్చున్నవారి ప్రక్కనుండి వెళ్ళారు. వారిలో ముస్లిములు, విగ్రహారాధకులు ఉన్నారు. ప్రవక్త (స) వారికి సలామ్ చేసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٤٠ - [ ١٣ ] ( متفق عليه ) (١٣١٧/٣)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِيَّاكُمْ وَالْجُلُوْسَ بِالطُّرُقَاتِ". فَقَالُوْا: يَا رَسُوْلَ اللهِ مَا لَنَا مِنْ مَجَالِسِنَا بُدٌّ نَتَحَدَّثُ فِيْهَا. قَالَ: "فَإِذَا أَبَيْتُمْ إِلَّا الْمَجْلِسَ فَأَعْطُوا الطَّرِيْقَ حَقَّهُ". قَالُوْا: وَمَا حَقُّ الطَّرِيْقِ يَا رَسُوْلَ اللهِ. قَالَ: "غَضُّ الْبَصَرِ وَكَفُّ الْأَذَى وَرَدُّ السَّلَامِ وَالْأَمْرُ بِالْمَعْرُوْفِ وَالنَّهْيُ عَنِ الْمُنْكَرِ".

4640. (13) [3/1317-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మార్గాల ప్రక్కన కూర్చోకండి" అని అన్నారు. దానికి ప్రజలు, 'ప్రవక్తా! ఇక్కడ కూర్చోవటం తప్పనిసరి, ఎందు కంటే మేము ఇక్కడ కూర్చొనే మాట్లాడుకుంటాం,' అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'కూర్చోవటం తప్పనిసరి అయితే దాని హక్కును చెల్లించండి,' అని అన్నారు. దానికి ప్రజలు, 'ఓ ప్రవక్తా! మార్గాల హక్కు ఏమిటి?' అని విన్నవించుకున్నారు. ప్రవక్త (స), 'మీ దృష్టిని క్రిందికి మరల్చి ఉంచండి. హానికరమైన వస్తువులను మార్గంనుండి తప్పించండి. సలామ్‌కు సమాధానం ఇవ్వండి, మంచిని ఆదేశించండి, చెడు నుండి వారించండి,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٦٤١ - [ ١٤ ] ( لم تتم دراسته ) (١٣١٧/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ هٰذِهِ الْقِصَّةِ قَالَ: "وَإِرْشَادُ السَّبِيْلِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ عَقِيْبَ حَدِيْثِ الْخُدْرِيِّ هٰكَذَا.

4641. (14) [3/1317-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) పైనపేర్కొన్న విషయాలతో పాటు దారితప్పిన వారికి దారి చూపించమని ఉపదేశించారు. (అబూ దావూద్)

وَاللَّعْنَةَ". فَقَالَ: "يَا عَائِشَةَ إِنَّ اللهَ رَفِيْقٌ يُحِبُّ الرِّفْقَ فِيْ الْأَمْرِ كُلِّهِ". قُلْتُ: أَوَلَمْ تَسْمَعْ مَا قَالُوْا؟ قَالَ: قَدْ قُلْتُ 'وَعَلَيْكُمْ'.

وَفِيْ رِوَايَةٍ: "عَلَيْكُمْ". وَلَمْ يَذْكُرِ الْوَاوَ.

وَفِيْ رِوَايَةٍ لِلْبُخَارِيِّ. قَالَتْ: إِنَّ الْيَهُوْدَ أَتَوُا النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالُوْا: 'السَّامُ عَلَيْكَ'. قَالَ: "وَعَلَيْكُمْ". فَقَالَتْ عَائِشَةُ: "اَلسَّامُ عَلَيْكُمْ وَلَعَنَكُمُ اللهُ وَغَضِبَ عَلَيْكُمْ." فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَهْلًا يَا عَائِشَةَ عَلَيْكِ بِالرِّفْقِ وَإِيَّاكِ وَالْعُنْفَ وَالْفُحْشَ". قَالَتْ: أَوْ لَمْ تَسْمَعْ مَا قَالُوْا؟ قَالَ: "أَوْ لَمْ تَسْمَعِيْ مَا قُلْتُ رَدَدْتُ عَلَيْهِمْ فَيُسْتَجَابُ لِيْ فِيْهِمْ وَلَا يُسْتَجَابُ لَهُمْ فِيَّ".

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: "لَا تَكُوْنِيْ فَاحِشَةً فَإِنَّ اللهَ لَا يُحِبُّ الْفُحْشَ وَالتَّفَحُّشَ".

4638. (11) [3/1316-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: యూదుల ఒక బృందం ప్రవక్త (స)ను కలవడానికి అనుమతి కోరింది. ప్రవక్త (స) వారిని అనుమతించారు. వారు ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'అస్సాము అలైకుమ్,' అని అన్నారు. నేను వెంటనే, "అస్సామువల్లానతు అలైకుమ్," అంటే 'మీపై మరణం, శాపం అవతరించు గాక!' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) ఓ 'ఆయి'షహ్! అల్లాహ్ (త) సున్నితంగా వ్యవహరిస్తాడు, వ్యవహారాల్లో సున్ని తత్వం కోరుతుంటాడు,' అని అన్నారు. అప్పుడు నేను, 'వారు చెప్పింది మీరు వినలేదా,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), "నేను వారికి సమాధానంగా, 'వ అలైకుమ్,' అని అన్నాను. అంటే అదే మీపై అవత రించుగాక!" అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీలోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, " 'ఆయి'షహ్ (ర) కథనం, "యూదులు ప్రవక్త (స) వద్దకు వస్తే, 'అస్సాము అలైకుమ్,' అని అనేవారు. ప్రవక్త (స) సమాధానంగా, 'వ అలైకుమ్,' అని అనేవారు. 'ఆయి'షహ్ (ర) "అస్సాము అలైకుమ్ వ లలనకుముల్లాహు వ 'గజి'బ అలైకుమ్" అంటే, 'మీపై మరణం, శాపం, దైవాగ్రహం అవతరించుగాక,' అని పలికారు. అది విని ప్రవక్త (స), "ఓ 'ఆయి'షహ్, నువ్వు సున్నితంగా వ్యవహరించు. కాఠిన్యానికి, నోటి దురుసుతనానికి దూరంగా," ఉండు అని అన్నారు. దానికి నేను, "ప్రవక్తా! వారన్నది మీరు వినలేదా?" అని అన్నాను. దానికి ప్రవక్త (స), "నేనన్నది నీవు వినలేదా, నేను 'వ అలైకుమ్' అని అన్నాను. నా దు'ఆ వారి గురించి స్వీకరించబడింది. వారిశాపం నాగురించి స్వీకరించబడలేదు." (బు'ఖారీ)

కూర్చున్నాడు. ప్రవక్త (స) 20 పుణ్యాలు అన్నారు. మరో వ్యక్తి వచ్చి అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకా తుహు అని అన్నాడు. ప్రవక్త (స) అతనికి సమాధానం ఇచ్చారు. అతడు కూర్చున్నాడు. ప్రవక్త (స) 30 పుణ్యాలు అన్నారు. (అబూ దావూద్)

ఈ 'హదీసు'వల్ల తెలిసిందేమిటంటే ఒక ముస్లిమ్ మరో ముస్లిమ్‌ను కలసినపుడు పూర్తి సలామ్ చేస్తే 30 పుణ్యాలు సంపాదించుకోగలడు.

٤٦٤٥ - [ ١٨ ] ( لم تتم دراسته ) (١٣١٨/٣)

وَعَنْ مُعَاذِ بْنِ أَنَسٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم بِمَعْنَاهُ وَزَادَ ثُمَّ أَتَى آخَرُ فَقَالَ: السَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ وَمَغْفِرَتُهُ فَقَالَ: "أَرْبَعُوْنَ". وَقَالَ: "هٰكَذَا تَكُوْنُ الْفَضَائِلُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ

4645. (18) [3/1318-అపరిశోధితం]

ము'ఆజ్ బిన్ అనస్ (ర) కథనం: ప్రవక్త (స) పైన పేర్కొన్న విషయాలతో పాటు ఇలా అధికం చేసారు. నాల్గవ వ్యక్తి వచ్చాడు. ఆ వ్యక్తి ప్రవక్త (స)కు, 'అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహు వ మ'గ్ఫిరతుహు' అని అన్నాడు. ప్రవక్త (స), 'అతనికి 40 పుణ్యాలు లభించాయి. ఈ విధంగా సమాధానంలో పుణ్యాలు పెరుగుతాయి,' అని అన్నారు. (అబూ దావూద్)

٤٦٤٦ - [ ١٩ ] ( إسناده صحيح ) (١٣١٨/٣)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ أَوْلَى النَّاسِ بِاللهِ مَنْ بَدَأَ السَّلَامُ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ .

4646. (19) [3/1318-ఆధారాలు దృఢమైనవి]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముందు సలామ్ చేసేవాడే గొప్పవాడు." (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్)

٤٦٤٧ - [ ٢٠ ] ( صحيح ) (١٣١٨/٣)

وَعَنْ جَرِيْرٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم مَرَّعَلَى نِسْوَةٍ فَسَلَّمَ عَلَيْهِنَّ. رَوَاهُ أَحْمَدُ

4647. (20) [3/1318-దృఢం]

జరీర్ (ర) కథనం: ప్రవక్త (స) స్త్రీల ప్రక్క నుండి వెళుతూ స్త్రీలకు సలామ్ చేసారు. (అ'హ్మద్)

٤٦٤٢ - [ ١٥ ] ( لم تتم دراسته ) (١٣١٧/٣)

وَعَنْ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ هٰذِهِ الْقِصَّةِ قَالَ: "وَتُغِيْثُوا الْمَلْهُوْفَ وَتَهْدُوا الضَّالَّ". رَوَاهُ أَبُوْ دَاوُدَ عَقِيْبَ حَدِيْثَ أَبِيْ هُرَيْرَةَ هٰكَذَا وَلَمْ أَجِدْهُمَا فِي "الصَّحِيْحَيْنِ".

4642. (15) [3/1317-అపరిశోధితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) పైన పేర్కొన్న విషయాలతో పాటు బాధితుని ఆర్తనాదానికి దూరంగా ఉండమని, దారితప్పిన వారికి మార్గం చూపమని ఉపదేశించారు. (అబూ దావూద్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٤٦٤٣ - [ ١٦ ] ( لم تتم دراسته ) (١٣١٨/٣)

وَعَنْ علي قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لِلْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ سِتٌّ بِالْمَعْرُوْفِ: يُسَلِّمُ عَلَيْهِ إِذَا لَقِيَهُ وَيُجِيْبُهُ إِذَا دَعَاهُ وَيُشَمِّتُهُ إِذَا عَطَسَ وَيَعُوْدُهُ إِذَا مَرِضَ وَيَتَّبِعُ جَنَازَتَهُ إِذَا مَاتَ وَيُحِبُّ لَهُ مَا يُحِبُّ لِنَفْسِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ

4643. (16) [3/1318-అపరిశోధితం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక ముస్లిమ్‌కు మరొక ముస్లిమ్‌పై 6 హక్కులు ఉన్నాయి. 1. కలిస్తే సలామ్ చేయాలి. 2. ఆహ్వానిస్తే విందు స్వీకరించాలి. 3. తుమ్ముకు సమాధానం ఇవ్వాలి. 4. అనారోగ్యానికి గురైతే పరామర్శించాలి. 5. అతని జనా'జహ్‌లో పాల్గొనాలి. 6. తనకు ఇష్టమైన వస్తువునే ఇతరుల కొరకు కూడా ఇష్టపడాలి. (తిర్మిజి', దార్మి)

٤٦٤٤ - [ ١٧ ] ( حسن ) (١٣١٨/٣)

وَعَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ أَنَّ رَجُلًا جَاءَ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم فقالَ: اَلسَّلَامُ عَلَيْكُمْ. فَرَدَّ عَلَيْهِ ثُمَّ جَلَسَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "عَشْرٌ". ثُمَّ جَاءَ لْآخَرُ فَقَالَ: السَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ. فَرَدَّ عَلَيْهِ ثُمَّ جَلَسَ. فَقَالَ: "عِشْرونَ". ثُمَّ جَاءَ لْآخَرُ فَقَالَ: السَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ. فَرَدَّ عَلَيْهِ. فَقَالَ:"ثَلَاثُوْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

4644. (17) [3/1318-ప్రామాణికం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి అస్సలాముఅలైకుమ్ అని అన్నాడు. ప్రవక్త (స) అతనికి సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి కూర్చున్నాడు. ప్రవక్త (స) 10 పుణ్యాలు అన్నారు. ఆ తరువాత మరో వ్యక్తి వచ్చాడు, అతడు అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ అన్నాడు. ప్రవక్త (స) అతనికి సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి

٤٦٤٨ - [ ٢١ ] ( حسن ) (١٣١٨/٣)

وَعَنْ عَلِيِّ بْنِ أَبِيْ طَالِبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: يُجْزِئُ عَنِ الْجَمَاعَةِ إِذَا مَرُّوْا أَنْ يُّسَلِّمَ أَحَدُهُمْ وَيُجْزِئُ عَنِ الْجُلُوْسِ أَنْ يردَّ أَحَدُهُمْ. رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ"شُعَبِ الْإِيْمَانِ"مَرْفُوْعًا.

وَرَوَى أَبُوْ دَاوُدَ وَقَالَ: وَرَفَعَهُ الْحَسَنُ بْنُ عَلِيٍّ وَهُوَ شَيْخُ أَبِيْ دَاوُدَ .

4648. (21) [3/1318-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ఒక బృందం నుండి ఒక వ్యక్తి సలామ్ చేస్తే అందరి తరఫున సరిపోతుంది. (బైహఖీ / ఏకోల్లేఖనం)

٤٦٤٩ - [ ٢٢ ] ( ضعيف ) (١٣١٩/٣)

وَعَنْ عَمْرِوبْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُمْ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "لَيْسَ مِنَّا مَنْ تَشَبَّهَ بِغَيْرِنَا لَا تَشَبَّهُوْا بِالْيَهُوْدِ وَلَا بِالنَّصَارَى فَإِنَّ تَسْلِيْمَ الْيَهُوْدَ الْإِشَارَةُ بِالْأَصَابِعِ وَتَسْلِيْمَ النَّصَارَى الْإِشَارَةُ بِالْأَكُفِّ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: إِسْنَادُهُ ضَعِيْفٌ.

4649. (22) [3/1319-బలహీనం]

'అమ్ర్ బిన్ షు'ఐబ్ తన తండ్రి తాతల ద్వారా, కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముస్లిమేతరులను అనుకరించే ముస్లిములు, ముస్లిములు కారు. మీరు యూదులను క్రైస్తవు లను అనుకరించకండి. యూదులు చేతివ్రేళ్ళ ద్వారా సలామ్ చేస్తారు, క్రైస్తవులు అరచేతులతో సలామ్ చేస్తారు."(తిర్మిజి' / బలహీన ఆధారాలు)

అంటే సలామ్ నోటి ద్వారా చేయాలి. వ్రేళ్ళతో, అర చేతులతో చేయరాదు. ఇంకా ప్రవక్త (స) బోధించిన వచనాలనే వల్లించాలి. ఇదే సరియైన సాంప్రదాయక మైన పద్ధతి.

٤٦٥٠ - [ ٢٣ ] ( له إسنادان أحدهما صحيح ) (١٣١٩/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِذَا لَقِيَ أَحَدُكُمْ أَخَاهُ فَلْيُسَلِّمْ عَلَيْهِ. فَإِنْ حَالَتْ بَيْنَهُمَا شَجَرَةٌ أَوْ جِدَارٌ أَوْ حَجَرٌ. ثُمَّ لَقِيَهُ فَلْيُسَلِّمْ عَلَيْهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ

4650. (23) [3/1319-దీని రెండు ఆధారాల్లో ఒకటి దృఢమైనది]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ ముస్లిమ్ సోదరున్నికలిస్తే సలామ్ చేయండి. ఆ తరువాత ఒకవేళ చెట్టుగానీ, గోడగానీ, బండరాయి గానీ మధ్య వచ్చి తొలగిపోతే, మళ్ళీ సలామ్ చేయండి." (అబూ దావూద్)

٤٦٥١ - [ ٢٤ ] ( ضعيف ) (١٣١٩/٣)

وَعَنْ قَتَادَةَ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِذَا دَخَلْتُمْ بَيْتًا فَسَلِّمُوْا عَلَى أَهْلِهِ وَإِذَا خَرَجْتُمْ فَأَوْدِعُوْا أَهْلَهُ بِسَلَامٍ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ " شُعَبِ الْإِيْمَانِ " مُرْسَلًا

4651. (24) [3/1319-బలహీనం]

ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ ఇంటిలోనికి ప్రవేశిస్తే, మీ ఇంటివారికి సలామ్ చేయండి. ఇంటి నుండి బయటకు వెళితే సలామ్‌చేసి బయలుదేరండి." (బైహఖీ/తాబయీ ప్రోక్తం)

٤٦٥٢ - [ ٢٥] ( ؟ ) (١٣١٩/٣)

وعَنْ أَنَسٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "يَا بُنَيَّ إِذَا دَخَلْتَ عَلَى أَهْلِكَ فَسَلِّمْ يَكُوْنُ بَرَكَةً عَلَيْكَ وَعَلَى أَهْلِ بَيْتِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

4652. (25) [3/1319-?]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నాతో ఇలా అన్నారు, "ఓ కుమారా! నువ్వు నీ ఇంటిలోనికి ప్రవేశిస్తే ఇంటి వారికి సలామ్ చేసి ప్రవేశించు, అది నీకూ నీ ఇంటి వారికీ శుభకరంగా ఉంటుంది." (తిర్మిజి')

٤٦٥٣ - [ ٢٦ ] (؟) (١٣١٩/٣)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلسَّلَامُ قَبْلَ الْكَلَامِ". رَوَاهُ التِّرْمِذِيُّ وقَالَ: هَذَا حَدِيْثٌ مُنْكَرٌ

4653. (26) [3/1319-?]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మాట్లాడే ముందు సలామ్ చేయాలి." (తిర్మిజి/ తిరస్కృతం)

٤٦٥٤ - [ ٢٧ ] ( لم تتم دراسته ) (١٣١٩/٣)

وَعَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ قَالَ: كُنَّا فِي الْجَاهِلِيَّةِ نَقُوْلُ: أَنْعَمَ اللهُ بِكَ عَيْنًا وَأَنْعِمْ صَبَاحًا. فَلَمَّا كَانَ الْإِسْلَامُ نُهِيْنَا عَنْ ذَلِكَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4654. (27) [3/1319-అపరిశోధితం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: మేము ఇస్లామ్ కి ముందు అజ్ఞాన కాలంలో పరస్పరం కలసి నప్పుడు "అన్'అమల్లాహు బిక 'ఐనన్ వ 'అన్ఇమ్ 'సబా'హన్ - ", అంటే 'అల్లాహ్ నీ ద్వారా కంటిచలువ ప్రసాదించు గాక! ఇంకా నీవు ప్రారంభకాలంలో అనుగ్రహాలు కలవాడిగా ఉండు.' ఇస్లామ్ వచ్చిన తర్వాత దీన్ని వారించడంజరిగింది. (అబూ దావూద్)

٤٦٥٥ - [ ٢٨ ] ؟ (١٣١٩/٣)

وَعَنْ غَالِبٍ قَالَ: إِنَّا لَجُلُوْسٌ بِبَابِ الْحَسَنِ الْبَصَرِيِّ إِذْ جَاءَ رَجُلٌ فَقَالَ: حَدَّثَنِيْ أَبِيْ عَنْ جَدِّيْ. قَالَ: بَعَثَنِيْ أَبِيْ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: ائْتِيْهِ فَأَقْرِئْهُ السَّلَامَ. قَالَ: فَأَتَيْتُهُ فَقُلْتُ: أَبِيْ يُقرِئُكَ السَّلَامَ. فَقَالَ: عَلَيْكَ وَعَلَى أَبِيْكَ السَّلَامُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

4655. (28) [3/1319]

'గాలిబ్ కథనం: మేము 'హసన్ బ'స్రీ వద్ద కూర్చొని ఉన్నాము. ఒక వ్యక్తి వచ్చి మా తండ్రిగారు ఈ 'హదీసు'ను వినిపించారు, మా తాతగారు మా తండ్రిగారితో ఈ 'హదీసు' అన్నారు. "మా తండ్రిగారు నన్ను ప్రవక్త (స) వద్దకు పంపి, 'నీవు ప్రవక్త (స) వద్దకు వెళ్ళి నా సలామ్ అందజేయి,' అని అన్నారు. నేను ప్రవక్త (స) వద్దకు వచ్చాను. 'మా తండ్రిగారు తమకు సలామ్ చెప్పారు,' అని అన్నాను. దానికి ప్రవక్త (స) 'అలైక వ అలా అబీక స్సలాము,' – అంటే, 'నీపై, నీ తండ్రిపై శాంతి కురియుగాక! ' అని సమాధానం ఇచ్చారు."[2] (అబూ దావూద్)

٤٦٥٦ - [ ٢٩ ] ( لم تتم دراسته ) (١٣٢٠/٣)

وَعَنْ أَبِي الْعَلَاءِ بْنِ الْحَضْرَمِيِّ أَنَّ الْعُلَاءَ الْحَضْرَمِيَّ كَانَ عَامِلَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. وَكَانَ إِذَا كَتَبَ إِلَيْهِ بَدَأَ بِنَفْسِهِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

4656. (29) [3/1320-అపరిశోధితం]

అబుల్ 'అలా' హ'ద్రమీ (ర) కథనం: 'అలా' హ'ద్రమీ (ర) ప్రవక్త (స) ద్వారా తాసిల్దారుగా, గవర్నర్‌గా నియమించ బడ్డారు. 'అలా' హ'ద్రమీ ప్రవక్త (స)కు ఉత్తరం వ్రాస్తే అన్నిటి కంటే ముందు తన పేరు రాసేవారు. (అబూ దావూద్)

٤٦٥٧ - [ ٣٠ ] ( لم تتم دراسته ) (١٣٢٠/٣)

وَعَنْ جَابِرٍأَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "إِذَا كَتَبَ أَحَدُكُمْ كِتَابًا فَلْيُتَرِّبِهِ فَإِنَّهُ أَنْجَحُ لِلْحَاجَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ مُنْكَرٌ .

4657. (30) [3/1320-అపరిశోధితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఎవరి కైనా ఉత్తరం వ్రాస్తే, దానిపై మట్టిపేయండి, దానివల్ల మీ ఉద్దేశ్యం నెరవేరుతుంది." (తిర్మిజి'/ తిరస్కృతం)

٤٦٥٨ - [٣١] ؟ (١٣٢٠/٣)

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ قَالَ: دَخَلْتُ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَبَيْنَ يَدَيْهِ كَاتِبٌ فَسَمِعْتُهُ يَقُوْلُ: "ضَعِ الْقَلَمَ عَلَى أُذُنِكَ فَإِنَّهُ أَذْكَرُ لِلْمَآلِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَفِيْ إِسْنَادِهِ ضُعْفٌ .

4658. (31) [3/1320]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వద్దకు వచ్చాను. ప్రవక్త (స) వద్ద వ్రాసే ఒక వ్యక్తి ఉన్నాడు. ప్రవక్త (స) అతనితో, 'నువ్వు నీ కలాన్ని చెవిపై పెట్టుకో, ఇలా ఉంచుకుంటే నీ పని నీకు బాగా గుర్తుంటుంది' అని అన్నారు.[3] (తిర్మిజి / 'గరీబ్, 'దయీఫ్ అస్నాద్)

٤٦٥٩ - [ ٣٢ ] ( صحيح ) (١٣٢٠/٣)

وَعَنْهُ قَالَ: أَمَرَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ أَتَعَلَّمَ السُّرْيَانِيَّةَ. وَفِيْ رِوَايَةٍ: إِنَّهُ أَمَرَنِيْ أَنْ أَتَعَلَّمَ كِتَابَ يَهُوْدَ وَقَالَ: "إِنِّيْ مَا آمَنُ يَهُوْدَ عَلَى كِتَابٍ". قَالَ: فَمَا مَرَّبِيْ نِصْفُ شَهْرٍ حَتَّى تَعَلَّمْتُ فَكَانَ إِذَا كَتَبَ إِلَى يَهُوْدِ كَتَبْتُ وَإِذَا كَتَبُوْا إِلَيْهِ قَرَأْتُ لَهُ كِتَابَهُمْ. رَوَاهُ التِّرْمِذِيُّ.

4659. (32) [3/1320-దృఢం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను సుర్‌యాని (Syriac) భాష నేర్చుకోమని ఆదేశించారు. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, నన్ను యూదుల భాష చదవటం, వ్రాయటం నేర్చుకోమని ఆదేశించారు. ఇంకా యూదుల వ్రాతలో నాకు నమ్మకం లేదని అంటే నేను 15 రోజుల్లో నేర్చుకున్నాను. ఆ తరువాత ప్రవక్త (స) యూదులకు ఉత్తరం వ్రాయిస్తే నేను రాసేవాడ్ని. ఇంకా యూదులు ప్రవక్త (స) కు ఉత్తరాలు పంపితే నేనే చదివేవాడ్ని.[4] (తిర్మిజి')

2) వివరణ-4655: అంటే ఎవరైనా ఇతరుల సలామ్ అందజేస్తే సమాధానంగా, "అలైక వ అలైహిస్సలామ్" – అంటే, 'నీపై, వారిపై శాంతి కురియుగాక!' అని అనాలి. నసాయి'లో కూడా ఇటు వంటి ఉల్లేఖనం ఉంది.

3) వివరణ-4658: కలాన్ని చెవిపై పెట్టుకోవటం అంటే శ్రద్ధగా విని వ్రాయాలి. ఎందుకంటే చెవి కూడా నోరులా ఒక అవయవం. నోరు మాటలను పలికితే, చెవి మాటలను వింటుంది. కలం చెవిపై పెట్టుకుంటే ఆలోచనా శక్తి పెరుగుతుంది.

4) వివరణ-4659: సుర్యానీ యూదుల భాష. అవసర మైనప్పుడు ఇతర భాషలు నేర్చుకోవచ్చును. ఎందు కంటే భాషలన్నీ అల్లాహ్(త)వే. భాషలు పరస్పర మనో భావాలను అర్థం చేసుకోవడానికి సాధనాలు.

٤٦٦٠ - [ ٣٣ ] ( حسن ) (١٣٢٠/٣)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِذَا انْتَهَى أَحَدُكُمْ إِلَى مَجْلِسٍ فَلْيُسَلِّمْ فَإِنْ بَدَا لَهُ أَنْ يَجْلِسَ فَلْيَجْلِسْ ثُمَّ إِذَا قَامَ فَلْيُسَلِّمْ فَلَيْسَتِ الْأُوْلَى بِأَحَقَّ مِنَ الْآخِرَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ

4660. (33) [3/1320-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఏ సమావేశంలోనైనా మీరు వెళ్ళితే వారికి సలామ్ చేయండి. అవకాశం ఉంటే కూర్చోండి. అక్కడి నుండి వెళ్ళితే సలామ్ చేసివెళ్ళండి.ఎందుకంటే వచ్చినప్పుడు ఎలాంటిహక్కో వెళ్ళినప్పుడు చేయటం కూడా అలాంటి హక్కే. అంటే వచ్చినప్పుడు వెళ్ళినప్పుడు సలామ్ చేయాలి." (తిర్మిజి', అబూ దావూద్)

٤٦٦١ - [ ٣٤ ] ( لم تتم دراسته ) (١٣٢٠/٣)

وَعَنْه أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "لَا خَيْرَ فِيْ جُلُوْسٍ فِي الطُّرُقَاتِ إِلَّا لِمَنْ هَدَى السَّبِيْلَ وَرَدَّ التَّحِيَّةَ وَغَضَّ الْبَصَرَ وَأَعَانَ عَلَى الْحَمُوْلَةِ". رَوَاهُ فِيْ "شَرْحِ السُّنَّةِ" وَذُكِرَ حَدِيْثُ أَبِيْ جُرَيٍّ فِي "بَابِ فَضْلِ الصَّدَقَةِ".

4661. (34) [3/1320-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మార్గాల్లో కూర్చోవటం మంచిది కాదు. అందులో ఎటువంటి మేలూ లేదు. అయితే దారితప్పిన వారికి దారి చూపెట్టాలి. సలామ్‌కు సమాధానం ఇవ్వాలి. ఇంకా నిషిద్ధ వస్తువుల వైపు చూడరాదు. బరువైన వస్తువులు ఎత్తుకొని వెళుతున్న వారికి సహాయ పడాలి." (షర్'హుస్సున్నహ్)

అంటే బరువులను తీసుకువెళుతున్న వారికి సహాయ పడాలి.

## اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

٤٦٦٢ - [ ٣٥ ] ( صحيح ) (١٣٢١/٣)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَمَّا خَلَقَ اللهُ آدَمَ وَنَفَخَ فِيْهِ الرُّوْحَ عَطَسَ فَقَالَ: اَلْحَمْدُ لِلّٰهِ فَحَمِدَ اللهَ بِإِذْنِهِ. فَقَالَ لَهُ رَبُّهُ: يَرْحَمُكَ اللهُ يَا آدَمُ اِذْهَبْ إِلَى أُوْلَئِكَ الْمَلَائِكَةِ إِلَى مَلَأٍ مِّنْهُمْ جُلُوْسٍ فَقُلْ: اَلسَّلَامُ عَلَيْكُمْ. فَقَالَ: اَلسَّلَامُ عَلَيْكُمْ. قَالُوْا: عَلَيْكَ السَّلَامُ وَرَحْمَةُ اللهِ. ثُمَّ رَجَعَ إِلَى رَبِّهِ فَقَالَ: إِنَّ هٰذِهِ تَحِيَّتُكَ وَتَحِيَّةُ بَنِيْكَ بَيْنَهُمْ. فَقَالَ لَهُ اللهُ وَيَدَاهُ مَقْبُوْضَتَانِ: اِخْتَرْ أَيَّتَهُمَا شِئْتَ؟ فَقَالَ: اِخْتَرْتُ يَمِيْنَ رَبِّيْ وَكِلْتَا يَدَيْ رَبِّيْ يَمِيْنٌ مُبَارَكَةٌ ثُمَّ بَسَطَهَا فَإِذَا فِيْهَا آدَمُ وَذُرِّيَّتُهُ فَقَالَ: أَيْ رَبِّ مَا هٰؤُلَاءِ؟ قَالَ: هٰؤُلَاءِ ذُرِّيَّتُكَ فَإِذَا كُلُّ إِنْسَانٍ مَكْتُوْبٌ عُمُرُهُ بَيْنَ عَيْنَيْهِ فَإِذَا فِيْهِمْ رَجُلٌ أَضْوَؤُهُمْ - أَوْ مِنْ أَضْوَئِهِمْ - قَالَ: يَا رَبِّ مَنْ هٰذَا؟ قَالَ: هٰذَا ابْنُكَ دَاوُدُ وَقَدْ كَتَبْتُ لَهُ عُمُرَهُ أَرْبَعِيْنَ سَنَةً. قَالَ: يَا رَبِّ زِدْ فِيْ عُمُرِهِ. قَالَ: ذٰلِكَ الَّذِيْ كَتَبْتُ لَهُ. قَالَ: أَيْ رَبِّ فَإِنِّيْ قَدْ جَعَلْتُ لَهُ مِنْ عُمُرِيْ سِتِّيْنَ سَنَةً. قَالَ: أَنْتَ وَذَاكَ. قَالَ: ثُمَّ سَكَنَ الْجَنَّةَ مَا شَاءَ اللهُ ثُمَّ أُهْبِطَ مِنْهَا وَكَانَ آدَمُ يَعُدُّ لِنَفْسِهِ فَأَتَاهُ مَلَكُ الْمَوْتِ. فَقَالَ لَهُ آدَمُ: قَدْ عَجَّلْتَ قَدْ كُتِبَ لِيْ أَلْفُ سَنَةٍ. قَالَ: بَلَى وَلٰكِنَّكَ جَعَلْتَ لِاِبْنِكَ دَاوُدَ سِتِّيْنَ سَنَةً فَجَحَدَ فَجَحَدَتْ ذُرِّيَّتُهُ وَنَسِيَ فَنَسِيَتْ ذُرِّيَّتُهُ". قَالَ: "فَمِنْ يَوْمَئِذٍ أُمِرَ بِالْكِتَابِ وَالشُّهُوْدِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

4662. (35) [3/1321-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "అల్లాహ్ (త) ఆదమ్ (అ)ను సృష్టించి, అతనిలో ఆత్మ ఊదాడు. ఆదమ్ (అ)కు తుమ్ము వచ్చింది. అతడు అల్'హమ్దులిల్లాహ్' అని అన్నాడు. అల్లాహ్ (త) ఆదేశాను సారం అతడు అల్లాహ్(త)ను కొనియాడాడు. అతని ప్రభువు, 'యర్'హముకల్లాహ్' అని, ఓ ఆదమ్ ఆ దైవదూతల వద్దకు వెళ్ళు, ఇంకా 'అస్సలాము అలైకుమ్' అని పలుకు అని అన్నాడు. ఆదమ్ వెళ్ళి 'అస్సలాము అలైకుమ్' అని అన్నారు. వారు 'అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి' అని సమాధానం ఇచ్చారు. మరల తన ప్రభువు వద్దకు తిరిగి వచ్చాడు. అప్పుడు అతని ప్రభువు ఇది మీరు, మీ సంతానం కొరకు పరస్పరం పలికే శుభవచనాలు, మీరు పరస్పరం కలిస్తే వీటి ద్వారా పలకరించండి. ఆ సమయంలో అల్లాహ్ (త) రెండు చేతుల పిడికిలిలు మూసి ఉన్నాయి. అప్పుడు అల్లాహ్ (త) సైగ చేసి, 'ఈ రెండింటిలో ఏదో ఒక దాని కోరుకో,' అని అన్నాడు. అప్పుడు ఆదమ్ (అ) 'ప్రభువు కుడిచేతిని ఎన్నుకుంటాను నా ప్రభువు రెండు చేతులు కుడిచేతులే, శుభం గలవే.' ఆ తరువాత అల్లాహ్ (త) తన చేతిని విప్పాడు. అందులో ఆదమ్ (అ) సంతానం కనబడింది. అప్పుడు ఆదమ్ (అ) 'ప్రభూ వీళ్ళెవరు?' అని ప్రశ్నించారు. దానికి అల్లాహ్ (త) వీరు నీ సంతానం. వీరిలో ప్రతి ఒక్కరి ఆయుష్షు వారి నుదురుపై వ్రాయబడి ఉంది. వారిలో ఒక వ్యక్తి చాలా అందంగా ఉన్నాడు. 'ఓ ప్రభూ! ఇతనెవరు?' అని

విన్నవించుకున్నాడు. దానికి అల్లాహ్ (త) 'వీడు నీ కుమారుడు దావూ'ద్, అతని ఆయుష్షు 40 సంవత్సరాలు వ్రాస్తాను,' అని అన్నాడు. అప్పుడు ఆదమ్ (అ) 'నా ఆయుష్షులో నుండి కొంత అతని ఆయుష్షులో కలపమని' విన్నవించుకున్నాడు. దానికి అల్లాహ్ (త) 'ఎంత పెంచ మంటావు' అని అన్నాడు. అప్పుడు ఆదమ్ (అ) 'నేను నా ఆయుష్షులో నుండి 60 సంవత్సరాలు అతనికి ఇస్తున్నాను' అని అన్నాడు. దానికి అల్లాహ్ (త) 'అనుమతించాను' అని అన్నాడు. ప్రవక్త (స) ప్రవచనం: 'ఆ తరువాత ఆదమ్ (అ) అల్లాహ్ కోరినంత వరకు స్వర్గంలో ఉన్నారు. తరువాత స్వర్గం నుండి భూమిపైకి దించబడ్డారు. ఆదమ్ (అ) తన వయ స్సును లెక్కిస్తూ ఉండేవారు. దైవదూత ప్రాణం తీయటానికి వచ్చాడు. ఆదమ్ (అ) 'మీరు త్వరగా వచ్చేసారు. నా వయస్సు 1000 సంవత్సరాలు లిఖించబడి ఉంది. ఇంకా 60 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి' అని అన్నారు. దానికి ఆ దైవదూత, 'మీరు 60 సంవత్సరాలు మీ కుమారుడైన దావూద్ (అ)కు ఇచ్చివేశారు' అని సమాధానం ఇచ్చారు. దానికి ఆదమ్ (అ) తిరస్కరించారు. ఈ బుద్ధి వారి సంతా నంలో కూడా వచ్చింది. వాగ్దానం చేసి తిరస్కరిస్తుంది. ఆడిన మాట తప్పుతుంది. అతడు మరచిపోయాడు, అతని సంతానం కూడా మరచి పోయింది. అప్పటి నుండి వ్రాయ మని సాక్షుల సాక్ష్యం కూడా వ్రాయమని ఆదేశించటం జరిగింది అని ప్రవక్త (స) ప్రవచించారు. (తిర్మిజి')

٤٦٦٣ - [ ٣٦ ] ( لم تتم دراسته ) (١٣٢٢/٣)

وَعَنْ أَسْمَاءَ بِنْتِ يَزِيْدَ قَالَتْ:مَرَّعَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ نِسْوَةٍ فَسَلَّمَ عَلَيْنَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ وَالدَّارِمِيُّ

4663. (36) [3/1322-అపరిశోధితం]

అస్మా' బిన్తె య'జీద్ (ర) కథనం: ప్రవక్త (స) మా స్త్రీల సమూహం ప్రక్క నుండి వెళుతూ మాకు సలామ్ చేశారు. (అబూ దావూద్, ఇబ్నె మాజ, దార్మి)

అంటే పరులు ముస్లిమ్ స్త్రీలకు కూడా సలామ్ చేయవచ్చు.

٤٦٦٤ - [ ٣٧ ] ( لم تتم دراسته ) (١٣٢٢/٣)

وَعَنِ الطُّفَيْلِ بْنِ أُبَيِّ بْنِ كَعْب: أَنَّهُ كَانَ يَأْتِي ابْنَ عُمَرَفَيَغْدُوْ مَعَهُ إِلى السُّوْقِ. قَالَ فَإِذَا غَدَوْنَا إِلى السُّوْقِ لَمْ يَمُرَّعَبْدُ اللهِ بْنِ عُمَرَ عَلَى سَقَّاطٍ وَلَا عَلَى صَاحِبِ بَيْعَةٍ وَلَا مِسْكِيْنٍ وَلَا أَحَدٍ إِلَّا سَلَّمَ عَلَيْهِ. قَالَ الطُّفَيْلُ: فَجِئْتُ عَبْدَ اللهِ بْنِ عُمَرَ يَوْمًا فَاسْتَتْبَعَنِيْ إِلى السُّوْقِ. فَقُلْتُ لَهُ: وَمَا تَصْنَعُ فِي السُّوْقِ وَأَنْتَ لَا تَقِفُ عَلَى الْبَيْعِ وَلَا تَسْأَلُ عَنِ السِّلَعِ وَ تَسُوْمُ بِهَا وَلَا تَجْلِسُ فِيْ مَجَالِسِ السُّوْقِ. فَاجْلِسْ بِنَا هٰهُنَا نَتَحَدَّثْ. قَالَ: فَقَالَ عَبْدُ اللهِ بْنِ عُمَرَ: يَا أَبَا بَطْنٍ - قَالَ وَكَانَ الطُّفَيْلُ ذَا بَطْنٍ - إِنَّمَا نَغْدُوْ مِنْ أَجْلِ السَّلَامِ نُسَلِّمُ عَلَى مَنْ لَقِيْنَاهُ. رَوَاهُ مَالِكٌ وَالْبَيْهَقِيُّ فِيْ " شُعَبِ الْإِيْمَانِ"

4664. (37) [3/1322-అపరిశోధితం]

తుఫైల్ బిన్ ఉబయ్ బిన్ క'అబ్ కథనం: తుఫైల్ బిన్ ఉబయ్ 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) వద్దకు వచ్చే వోయే వారు. 'అబ్దుల్లాహ్ అతన్ని తీసుకుని ఉదయం వేళ బజారుకు వెళ్ళేవారు. ఒక రోజు నేను 'అబ్దుల్లాహ్ వెంట బజారుకు వెళ్ళాను. 'అబ్దుల్లాహ్ బజారులో కలిసే ప్రతి ఒక్కరికీ సలామ్ చేసేవారు. ఒకరోజు నేను 'అబ్దుల్లాహ్ వద్దకు వచ్చాను. నన్ను బజారుకు తీసుకొని వెళ్ళారు. మీరు బజారులో ఏంచేస్తారు అని నేనడిగాను. ఏ దుకాణం వద్ద ఆగరు, ఏదీ కొనరు, క్రయ విక్రయాలు చేయరు, ఎక్కడా కూర్చోరు. రండి, మనం ఇక్కడ కూర్చొని మాట్లాడుకుందాం అని అన్నాను. దానికి అతను ఓ బొజ్జవాడా మనం కేవలం సలామ్ చేయడానికి వస్తూపోతూ ఉంటాం. పరిచయమున్న వారితో కలసి సలామ్ చేయడానికి వస్తాము. దానివల్ల మనకు సలామ్‌కు పుణ్యం కూడా లభిస్తుంది అని అన్నారు. (ఇమామ్ మాలిక్ - ముఅత్తా, బైహఖీ - షు'అబిల్ఈమాన్ )

٤٦٦٥ - [ ٣٨ ] ( لم تتم دراسته ) (١٣٢٢/٣)

وَعَنْ جَابِرٍقَالَ: أَتَى رَجُلُ النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالَ: لِفُلَانٍ فِيْ حَائِطِيْ عَذْقٌ وَإِنَّهُ آذَانِيْ مَكَانُ عَذْقِهِ فَأَرْسَلَ النَّبِيُّ صلى الله عليه وسلم: "أَنْ بِعْنِيْ عَذْقَكَ". قَالَ: لَا. قَالَ: " فَهَبْ لِيْ". قَالَ: لَا. قَالَ: "فَبِعْنِيْهِ بِعَذْقٍ فِي الْجَنَّةِ؟" فَقَالَ: لَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا رَأَيْتُ الَّذِيْ هُو أَبْخَلُ مِنْكَ إِلَّا الَّذِيْ يَبْخَلُ بِالسَّلَامِ". رَوَاهُ أَحْمَدُ وَالْبَيْهَقِيُّ فِيْ" شُعَبِ الْإِيْمَانِ "

4665. (38) [3/1322-అపరిశోధితం]

జాబిర్ (ర) కథనం: ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'నా తోటలో ఫలానా వ్యక్తికి చెందిన ఒక

ఖర్జూరపు చెట్టు ఉంది. అది నాకు ఆటంకంగా ఉంది, ఎందుకంటే ఆ చెట్టు యజ మాని వేళాపాళా లేకుండా నా తోటలోనికి వస్తూ ఉండటం వల్ల దానివల్ల నా భార్యాబిడ్డలకు తెరచాటు విషయంలో చాలా అసౌకర్యంగా ఉంది,' అని ఫిర్యాదు చేసాడు. ప్రవక్త (స) అతని పిలిపించారు. అతనితో, 'ఆ చెట్టును నాకు అమ్మివేయి,' అని అన్నారు. అతడు దానికి నిరాకరించాడు. ప్రవక్త (స), 'ఒకవేళ దాన్ని నువ్వు అమ్మక పోతే కానుకగా ఇచ్చివేయి,' అని అన్నారు. అతడు దానికి కూడా ఒప్పుకో లేదు. ప్రవక్త (స) అతనితో, 'ఆ చెట్టును స్వర్గంలోని చెట్టుకు బదులు అమ్మివేయి.' ఆ వ్యక్తి దానికి కూడా ఒప్పుకోలేదు. అది విని ప్రవక్త (స), 'నేను నీకంటే పిసినారిని చూడలేదు. సలామ్ చేయటంలో పిసినారి తనంగా వ్యవహరించే వ్యక్తి నీ కంటే పిసినారి,' అని అన్నారు. (అ'హ్మద్, బైహఖీ-షు'అబుల్ ఈమాన్)

٤٦٦٦ - [ ٣٩ ] ( لم تتم دراسته ) (١٣٢٢/٣)

وَعَنْ عَبْدِ اللهِ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اَلْبَادِئُ بِالسَّلَامِ بَرِيْءٌ مِّنَ الْكِبْرِ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ " شُعَبِ الْإِيْمَانِ".

4666. (39) [3/1322-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్(ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం: "ముందుగా సలామ్ చేసేవారు గర్వాహంకారాలకు గురికారు." (బైహఖీ)

అంటే ముందు సలామ్ చేసేవారు గర్వం, అహంకారానికి గురికారు.

=====

## ٢- بَابُ الْاِسْتِئْذَانِ

## 2. అనుమతి కోరటం (ఇస్తి'జా'న్)

ఇస్తీజా'న్ అంటే అనుమతి కోరటం. ఇతరుల ఇళ్ళకు వెళ్ళ వలసి వస్తే, ఇతరుల ఇండ్లలో ప్రవేశించే ముందు అనుమతి కోరటం తప్పనిసరి. అనుమతిస్తే లోపలికి వెళ్ళాలి. ఎందు కంటే ఒక్కోసారి ఇతరులు తన ఇంట్లోకి రావటం ఇంటి యజమానికి ఇష్టం ఉండదు. అతడు నగ్నంగా ఉండవచ్చు లేదా ఏదైనా పనిలో నిమగ్నమయి ఉండవచ్చు. దీన్ని గురించి ఖుర్ఆన్ లో ప్రత్యేకంగా హెచ్చరించటం జరిగింది.

" **ఓ విశ్వాసులారా**! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతి లేకుండా మరియు ఆ ఇంటి వారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి. ఈ పద్ధతి మీకు అతి ఉత్తమ మైనది. మీరు ఈ హితోపదేశం జ్ఞాపకం ఉంచుకుంటారని ఆశింప బడుతోంది! **మరియు** ఒకవేళ మీకు దానిలో (ఆ ఇంటిలో)ఎవ్వరూకనబడకపోయినా, మీకు అనుమతి ఇవ్వబడనంతవరకు అందులోకి ప్రవేశించ కండి. మరియు (అనుమతి ఇవ్వక) మీతో తిరిగి పొమ్మని (ఆ ఇంటివారు) అంటే! తిరిగి వెళ్ళి పోండి. ఇదే మీకొరకు శ్రేష్ఠమైనపద్ధతి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగాతెలుసు. **ఎవ్వరికీ** నివాసస్థలం కాకుండా మీకు ప్రయోజనకరమైన వస్తువులున్న ఇండ్లలో ప్రవేశిస్తే, మీపై ఎట్టి దోషం లేదు. మరియు మీరు వ్యక్తపరిచేది మరియు మీరు దాచేది అంతా అల్లాహ్‌కు బాగా తెలుసు." (అన్నూర్, **24:27-29**)

ఈ వాక్యంలో షరీఅత్ నియమనిబంధనలు పేర్కొనడం జరిగింది. ఇతరుల ఇంట్లో ప్రవేశించే ముందు అనుమతి కోరాలి. అనుమతిస్తే లోపలికి వెళ్ళి ముందు సలామ్ చేయాలి. ఒకవేళ మొదటిసారి అనుమతి లభించకపోతే, మూడు సార్లు అనుమతి కోరాలి. ఒకవేళ అప్పటికి అనుమతి లభించకపోతే తిరిగి వెళ్ళి పోవాలి. మరో ఆయతులో కూడా అల్లాహ్ (త) దీన్ని గురించే పేర్కొన్నాడు.

"ఓ విశ్వాసులారా! మీ బానిసలు మరియు యుక్త వయస్సుకు చేరని మీ పిల్లలు, మూడు సమయాలలో అను మతి తీసుకొనే మీవద్దకు రావాలి. (అవి) ఉద యపు (ఫజ్ర్) నమా'జ్‌కు ముందు, మధ్యాహ్నం ("జుహ్ర్) తరువాత – మీరు మీ వస్త్రాలు విడిచి ఉన్న ప్పుడు – మరియు రాత్రి ('ఇషా) నమా'జ్ తరువాత. ఈ మూడు, మీ కొరకు ఏకాంత (పరదా) సమయాలు. వీటి తరువాత వారు మరియు మీరు ఒకరి వద్దకు మరొకరు వచ్చిపోతూవుంటే, వారిపైగానీ, మీపై గానీ ఎలాంటి దోషంలేదు. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు, మహావివేక వంతుడు. **మరియు** మీ పిల్లలు యుక్త వయస్సుకు చేరుకున్న ప్పుడు; వారికంటే పెద్దవారు (ముందు వారు) అనుమతి తీసుకున్నట్లు వారుకూడా అనుమతి తీసుకోవాలి. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు. **మరియు** ఋతు స్రావం ఆగిపోయి, వివాహ ఉత్సాహంలేని స్త్రీలు – తమ